# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘట్టమనేని బాబురావు జన్మదిన వేడుకలు



ధర్మపురి జులై 30(వుదయం విలేకరి):ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో లయన్ ఘట్టమనేని బాబు రావు పిఎమ్జెఎఫ్ఐపీడి%డ%చైర్మన్ లయన్స్ క్లబ్ ఆఫ్ ఇండియా జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక గోదావరి నది తీరంలో సంతోషిమాత టెంపుల్ వద్ద యాచకులు,భక్తులకు పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడాల రవీందర్, సెక్రటరీ సర్జరావు, కోశాధికారి పప్పుల శ్రీనివాస్, జోనల్ చైర్ పర్సన్ పిన్న శ్రీనివాస్, భీమనాతి అశోక్,వైస్ ప్రెసిడెంట్ వొజాల మోహన్,కట్ట శ్రీహరి,ఎల్ సి ఎఫ్ కోఆర్డినేటర్ రాపర్తి నరసయ్య, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ కొండ వినయ్ కుమార్ సభ్యులు అప్పల లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్ డ్రైవర్ల జీతాలు ఆపుతున్న సి పి ఓ.?




జయశంకర్ భూపాలపల్లి జులై 30(వుదయం ప్రతినిధి): అంబులెన్స్ డ్రైవర్ల జీతాలు సి పి ఓ ఆపుతున్నాడని మహాదేవపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న డ్రైవర్లు హసన్,ఉదయ్,రవూఫ్ బుధవారం ప్రకటనలో ఆరోపించారు.గత నవంబర్ నెల నుండి 9నెలలుగా జీతాలు లేకుండా పని చేస్తున్నామని,కుటుంబ పోషణ భారమౌతుందని ఆవేదన వ్యక్తం చేశారు.గత ఐదు సంవత్సరాల నుండి పని చేస్తున్న మాకు జీతాలు ఆపడం సరికాదని అన్నారు.డి ఏం ఎఫ్ టి నిధుల నుండి తమకు జీతాలు అందేవని తమకు జీతాలు రావడం లేదని పలు మార్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా లాభం లేదని తెలిపారు.డి ఎం ఎఫ్ టి నుండి అందించే జీతాలు జిల్లాలోని డి ఎం అండ్ హెచ్ ఓ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న సిబ్బందికి ఇచ్చారు కానీ తాము పని చేస్తున్నా జీతాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత 9నెలలుగా కుటుంబ పోషణ భారంగా మారిందని జిల్లా కలెక్టర్ స్పందించి జీతాలు ఇప్పించాలని కోరారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి జులై 30 (వుదయం ప్రతినిధి):మండలం గట్టికల్ గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇల్లందుల దూడయ్య , ఇల్లందుల యాకయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌండేషన్'ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ను సహాయం ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముడిగా యాదగిరి ఇటీవల అనారోగ్యంతో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా వారిని పరామర్శించి, ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుబిపరుపటి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఫౌండేషన్ ప్రతినిధి గజావెల్లి ప్రసాద్, తాజా మాజీ సర్పంచ్ చిన్నాల వనజ లక్ష్మి నారాయణ, ఐత రామ్ చందర్, మండల నాయకులు ముక్కల కర్ణాకర్, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, దాసరి శ్రీనివాస్, చందు లక్ష్మన్, ఎండీ యకూబ్, రాజు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జేబు దొంగల ముఠా అరెస్టులి



శాయంపేట 30 (వుదయం ప్రతినిధి): ఇటీవల పొలిటికల్ ప్రోగ్రాంలో జరిగిన దొంగతనం విషయంలో భాగంగా శాయంపేట ఎస్సై J. పరమేశ్వర్ తన సిబ్బందితో తేదీ :30.07.2025 రోజున కొత్తగట్టు సింగారం వద్ద పెట్రోలింగ్ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు అనుమానస్పదంగా ఉండి మమ్మల్ని చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వెంటనే మేము వారిని వెంబడించి పట్టుకొని ఎందుకు మమ్మల్ని చూసి పారిపోతున్నారని వారిని అడుగగా మేము ఇటీవల జరిగిన KTR ప్రోగ్రాం లో జేబు దొంగతనాలు చేసినమని చెప్పగా వారి వివరాలు అడుగగా 1)కాసుకుర్తి శివ ఏ సాయి వర్ధన్ R/o న్యూ రాయపుర, హన్మకొండ 2)బుస్స కుమార్ R/O.మలకపేట గ్రామం, ఆత్మకూరు మండలం 3)బండి కుమార్ R/O.ప్రగతి సింగారం గ్రామం అని తెలిపి వేము దొంగతనం చేసిన డబ్బులు ఇవేనని చూపించగా వారి వద్ద మొత్తం 35050/- రూ,, ఉండి ఇంతకముందు కూడా వీరిపై ఇలాంటి నేర చరిత్ర ఉన్నందున పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి డబ్బులను మరియు రెండు బైక్ లను సీజ్ చేసి వెంటనే ముగ్గురిని అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శాయంపేట ఎస్సై గారు ప్రజలను రద్దీగా ఉండే ప్రదేశాలలో ప్రజలు అప్రమత్తంతో ఉండాలని సూచించటం జరిగింది..

# మృతుని భౌతిక కాయానికి పూలమాల వేసిన మాజీ ఎంపీపీ



రాయపర్తి జులై 30 (వుదయం ప్రతినిధి ):మండలం అరేగూడెంగ్రామంలో తాజా మాజీ సర్పంచ్ లిపెండ్లి సుధాకర్ రెడ్డి బాబాయ్ కుమారుడు పెండ్లి శోభన్ రెడ్డి (26) అనారోగ్యంతో మరణించగా, వారి భౌతిక కాయానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పూలమాల వేసి, నివాళులర్పించారు.

అనంతరం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న, ఫౌండేషన్ ప్రతినిధి గజావెల్లి ప్రసాద్, రామ్ చందర్,కొమ్ము రాజు, చందు సతీష్, కడుదుల నర్సింహా, అనిల్, మండల పార్టీ నాయకులు స్థానిక నాయకులు అయిన పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారూ.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన అల్లీపూర్ విద్యార్థిని...



జగిత్యాల జులై 30 (వుదయం ప్రతినిధి): ఇటీవల మెట్ పల్లి లో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న టి అనూష షాట్ పుట్ విభాగంలో ప్రథమ స్థానం సాధించి ఆగస్టు 3,4 తేదీలలో హన్మకొండలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ పిడి కృష్ణ ప్రసాద్ తెలిపారు ఎంపికైన విద్యార్థినిని ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు అభినందించారు.

# కృత్రిమ కాలు అందించిన యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్



భద్రాద్రి కొత్తగూడెం జులై 30 (వుదయం ప్రతినిధి): భద్రాద్రి జిల్లా కొత్తగూడెంకు చెందిన ట్రాన్ జెండర్ ప్రమాదవశాత్తు కాలు కోల్పోయి నడవలేని స్థితిలో ఉన్న విషయాన్ని స్థానిక నాయకులు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ దృష్టికి తీసుకురావడంతో 5లక్షల 50 వేల రూపాయల విలువైన జర్మన్ టెక్నాలజీతో నడవడానికి అనుకూలంగా ఉండే కృత్రిమ కాలును వారికి విద్యానగర్ లోని రెవిన్యూ మంత్రి క్యాంప్ కార్యాలయంలో అందించారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కసనబోయిన రామ్మూర్తి, కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు పాల సత్యనారాయణ రెడ్డి, సుజాతనగర్ మండల అధ్యక్షులు వాంకుడోత్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# బుడగజంగాల కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

**- బుడగజంగాల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు అశ్వ మారెప్ప**



అలంపూర్ జూలై 30 (వుదయం ప్రతినిధి): అయిజ పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో ఉన్న హెూలియ దాసరి బుడగ జంగాల కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని బుడగ జంగాల హక్కుల పోరాట సమితి గద్వాల జిల్లా అధ్యక్షుడు అశ్వ మారెప్ప పేర్కొన్నారు. బుధవారం సంఘం సభ్యులతో కలిసి కాలనీలో పర్యటించారు. కాలనీ ప్రజలు పడుతున్న ఇబ్బందులు గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు లేక వర్షపు నీరు, మురుగునీరు, రోడ్లపై నిలిచి ఉంటున్నాయని తెలిపారు. డ్రైనేజీలు, రోడ్లు నిర్మించాలని పలుమార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించినా స్పందించలేదన్నారు. ఓపెన్ డ్రైనేజీ కారణంగా వర్షపునీరు డ్రైనేజీ నీటితో కలుషితమై దుర్వాసన వస్తుందన్నారు. దోమలు పెరిగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని చెప్పారు. తెలంగాణ చౌరస్తా నుంచి కాలనీకి వెళ్ళేందుకు కల్వర్టు నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ ప్రజలు, బుడగ జంగం హక్కుల పోరాట సమితి నాయకులు పాల్గొన్నారు.

# పాఠశాల ముందు ఏబీవీపీ నాయకుల ధర్నా




జయశంకర్ భూపాలపల్లి జులై 30(వుదయం ప్రతినిధి): మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామంలో ప్రయివేట్ పాఠశాల ముందు ఏబీవీపీ నాయకులు బుధవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహాదేవపూర్ శాఖ ఆధ్వర్యంలో సూరారం గ్రామంలో పాఠశాల ముందు ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి పేట సాయి మాట్లాడుతూ పాఠశాల కు చెందిన బస్ నీ నిర్లక్ష్యంగా నడిపి ఒక చిన్నారి మృతి కి కారణం ఐన బస్ డ్రైవర్ పై పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, పాఠశాల అనుమతులపై విచారణ జరిపి సీజ్ చేయాలని, చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు, జిల్లా రవాణా అధికారి జిల్లాలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల బస్సుల ఫిట్నెస్ పై డ్రైవర్ల అర్హతలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో,వినయ్, సాయి కిరణ్, సాయిరాం, రాజు, వరుణ్,లు పాల్గొన్నారు.

# గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో రూ. 3 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం




గద్వాల జూలై 30 (వుదయం ప్రతినిధి): జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో లిక్విడ్ ఆక్సిజన్ ట్యాంక్, వెపరైజర్కు సంబంధించిన మౌలిక నిర్మాణ పనులు, సీసీ రోడ్, సిటీ స్కాన్ రోగుల కోసం వేటింగ్ షెడ్ లను గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ శాసన సభ్యులు విజయుడుతో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించడమే ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని తెలిపారు. రోగులకు అత్యవసర పరిస్థితిలో వైద్యము ఆక్సిజన్ వెంటనే అందించేందుకు 300 పడకలకు సరిపడా ఆక్సిజన్ ప్లాంట్ను టీఎస్ఎమ్ఐడీసీ ద్వారా రూ.2.65 కోట్లు ప్రభుత్వ నిధులతో నిర్మించడం జరిగిందని, దీని ద్వారా ప్రాణాపాయ స్థితుల్లో ఉన్న రోగులకు తక్షణ సహాయం అందించడం సాధ్యమవుతుందని అన్నారు. రేడియాలజీ విభాగంలో సేవలు పొందేందుకు వచ్చే రోగులు, ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు వేచి ఉండేందుకు సిటీ స్కాన్ బ్లాక్ వద్ద నూతనంగా రూ.8.90 లక్షల వ్యయంతో వేటింగ్ హాల్ ను నిర్మించామని తెలిపారు. ఆసుపత్రి ఆవరణలో రూ.10 లక్షల వ్యయంతో సి.సి రోడ్డు, భద్రతా ఫెన్సింగ్ వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచినట్టు వెల్లడించారు. మరో రూ.40 లక్షలు డీఎంఎఫ్టీ నిధుల కింద ఉపయోగించామని వివరించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో 300 పడకలే ఉన్నప్పటికీ, దీన్ని 550 పడకల పెంచేందుకు ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు మెరుగైన వైద్యం అందించే విధంగా వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని అన్నారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సదుపాయాలను ప్రజలు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని అన్నారు. గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఆధునిక వైద్య పరికరాలు, అత్యవసర సేవలు, శుభ్రమైన వాతావరణం కల్పించడంలో పూర్తి స్థాయిలో కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోనే మొట్ట మొదటిగా గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంటును ఏర్పాటు చేయడంతో ముఖ్యమంత్రి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వర్యులకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. రూ.2.65 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంట్ ప్రారంభంతో, ఆసుపత్రిలోని 300 పడకల వరకు ఉన్న రోగులకు అవసరమైనంత ఆక్సిజన్ను నిరంతరంగా అందించే సదుపాయం కల్పించబడిందని తెలిపారు. గతంలో అత్యవసర చికిత్స కోసం రాయచూర్ లేదా కర్నూల్ వంటి ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని,ఇప్పుడు ప్రజలు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక వైద్య వసతులతో చికిత్స పొందుతున్నారని తెలిపారు. జిల్లాలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రిని ఆధునీకరించడంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ సదుపాయాలను ప్రజలు పూర్తి స్థాయిలో వినియోగించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ కుర్వ హనుమంతు, ఆసుపత్రి సూపరిడెంట్ ఇందిర, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వర్, టీ.ఎస్.యం.ఐ.డి.సి డి.ఈ శ్రీనివాసులు, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకం కల్పించాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- ప్రభుత్వ వైద్యుల హాజరు సక్రమంగా ఉండాలి
- అందుబాటులో ఉన్న ప్రతి మెషినరీ సద్వినియోగం చేసుకోవాలి
- తెలంగాణ వైద్య విధాన పరిషత్ వైద్యులతో సమీక్ష చేపట్టిన జిల్లా కలెక్టర్




ఖమ్మం జులై 30 (వుదయం ప్రతినిధి): మెరుగైన సేవలతో ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకం కల్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ వైద్యులతో ఆసుపత్రుల పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మంచి సేవలు అందించాలన్నారు. జిల్లాలో 4 ఏరియా ఆసుపత్రులు, 3 సామాజిక ఆరోగ్య కేంద్రాలు వైద్య విధాన పరిషత్ ద్వారా నిర్వహింప బ బడుతున్నాయన్నారు. సత్తుపల్లి, మధిర, కల్లూరు ఏరియా ఆసుపత్రుల నూతన భవనాల నిర్మాణం పూర్తయి, ప్రారంభానికి సిద్ధం అయ్యాయన్నారు. ప్రారంభానికి ముందే త్రాగునీరు, పవర్ సప్లయి, టాయిలెట్స్ తదితర మౌళిక సదుపాయాలు పూర్తిస్థాయిలో ఉండేట్లు, చిన్న చిన్న పనులు మిగులు ఉంటే యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. త్రాగునీటికి మిషన్ భగీరథ ద్వారా ఏర్పాట్లు చేయాలన్నారు. వైద్యుల హాజరు సక్రమంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే రెండు రోజుల్లో వైద్యులందరూ ఆధార్ ఆధారిత హాజరు యాప్ లో నమోదు అవ్వాలని అన్నారు. అనుమతి, సమాచారం లేని గైర్హాజరు అవరాదని, క్షేత్ర స్థాయిలో వెళ్ళవలసి వస్తే, హాజరు నమోదు పిదప వెళ్లాలని అన్నారు. ప్రతిరోజూ హాజరు నివేదిక సమర్పించాలని కలెక్టర్ అన్నారు. అందుబాటులో ఉన్న పరికరాల ఆడిట్ చేయాలని, మరమ్మత్తులో ఉన్న పరికరాల వివరాలు దృష్టికి తేవాలని, ప్రతి పరికరం పనిచేసే విధంగా మరమ్మతులు పూర్తిచేసుకుని, సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. అవసరమైన మందులు ఆసుపత్రుల్లో అందుబాటులో ఉండాలన్నారు. ఏమైనా మందులు అందుబాటులో లేక,సరఫరా లేకుండా ఉన్నట్లయితే, స్థానికంగా కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని, బయటి మందులు రోగులకు రాయకూడదని అన్నారు. పరీక్షలు టి హబ్ కు పంపేవి కాకుండా, ఆసుపత్రుల్లో కిట్లు ఉన్నవి అక్కడే చేయాలని కలెక్టర్ తెలిపారు. టెస్టింగ్ పరికరాలు కావాల్సినవి అందుబాటులోకి తెస్తామన్నారు.మేజర్ ఆపరేషన్లు చేపట్టాలన్నారు. బ్లడ్ బ్యాంక్, డయాలసిస్ యూనిట్, మార్చురీ ల ఏర్పాటుకు అవసరమైన చోట ప్రతిపాదనలు పంపాలన్నారు. ప్రభుత్వ వైద్యులు సేవాదృక్పథంతో పనిచేయాలని, తమ వైఖరి మార్చుకోవాలని కలెక్టర్ అన్నారు. ఒక్కొక్కటిగా గ్యాప్ లన్ని పూరిస్తామన్నారు. ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకొని మంచి ఫలితాలు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఆసుపత్రుల సూపరింటెండెంట్ లు, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వరరావు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుంది...

**- అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు.**



కోరుట్ల్ల జూలై 30 (వుదయం ప్రతినిధి) బుధవారం వేములవాడ నియోజకవర్గ పరిధిలోని మేడిపల్లి మండలం పిఎన్ఆర్ గార్డెన్ లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో నూతనంగా మంజూరైన 480 కొత్త తెల్ల రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ తో కలిసి లబ్దిదారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమ కోసం పాటు పడుతుందని వారి అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు రేషన్ కార్డు అనేది నిరంతర ప్రక్రియ అని వాటిలో మార్పులు చేర్పులు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు తెల్ల రేషన్ కార్డు ద్వారా మనిషికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందజేస్తున్నదని సన్న బియ్యం రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు మహిళలకు మహాలక్ష్మి పథకం అందించి ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించి మహిళలను కోటీశ్వరులు చేయాలన్న ప్రభుత్వ దృడ సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఎన్నో కార్యక్రమాలు అభివృద్ధి పనులు చేస్తున్నదని వీటన్నిటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ప్రస్తుతం కొత్త కార్డు రాని వారు ఇబ్బందులు పడాల్సిన పని లేదని రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు ప్రతి పేదవాడికి రేషన్ కార్డు ఒక ఆత్మగౌరవమని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి పేదవాడి అవసరాన్ని గుర్తించిందని తెలిపారు ఇందులో భాగంగా దరఖాస్తు చేసుకున్న వారందరికీ రేషన్ కార్డు అందిస్తోందన్నారు ఈ కార్డు పంపిణీ ప్రక్రియ నిరంతరమని ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని నియోజకవర్గంలో తొలి విడతగా 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు రానున్న కాలంలో ప్రతి అర్హునికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామన్నారు రేషన్ కార్డుల్లో పేర్లు లేకపోవడం వల్ల మహిళలే ఎక్కువగా ఇబ్బంది పడ్డారని మహిళల పేరు నమోదు అవ్వడమే కాకుండా కుటుంబ రేషన్ కార్డులో యజమానిగా ఉండడం మంచి విషయమన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి సివిల్ సప్లై అధికారి జితేందర్ రెడ్డి సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు ఎమ్మార్వో ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు.


# కలికోట సూరమ్మ ప్రాజెక్టు పనులపై సమీక్ష సమావేశం...

**ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తో కలిసి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



జగిత్యాల జూలై 30 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టు పనులపై వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కలికోట సూరమ్మ ప్రాజెక్టు పనులను కొంత వరకు పెండింగ్ లో ఉన్నటువంటి ల్యాండ్ యాక్టివేషన్ పనులను ఫారెస్ట్ ల్యాండ్ సంబంధించి ల్యాండ్ ను క్లియరెన్స్ చేయాలని ప్రాజెక్టు పనులు వేగవంతంగా సంవత్సరంలోపు అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జివాకర్ రెడ్డి ఫారెస్ట్ అధికారి రవి ప్రసాద్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# 60 ఏళ్ల కుర్రాడి ఫిట్నెస్ ఛాలెంజ్..



కోరుట్ల జూలై 30 (వుదయం ప్రతినిధి) అద్భుతమైన వెల్నెస్ చెక్కుచెదరని ఫిట్నెస్కో నిలువెత్తు నిదర్శనం లాంటి లైఫ్ గురు గోనే రాజేంద్రప్రసాద్ తనను ఓడించగలరని కుర్రాలకు సవాల్ చెబుతున్నారు వెల్నెస్ ఫిట్నెస్ లో తనను ఓడించిన వారికి నగతు బహుమతిని అందజేస్తానని ప్రకటించబోతున్నట్లు ఆయన ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు ధాన్యం అంటే మెడిటేషన్ ద్వారా సంకల్ప బలాన్ని పెంచుకోవడమే తన విజయ రహస్యం అని అన్నారు 61 ఏళ్ల వయసులోనూ 10 ఫ్లోర్లు కూడా అలవోకగా మెట్లు ఎక్కి ఫిట్నెస్ కు బీపీ షుగర్ వంటి సమస్యలేమి లేని అద్భుతమైన ఆరోగ్యానికి అదే కారణమని వివరించారు తాను సూచించిన విధంగా సాధన చేస్తే ఎవరైనా అద్భుతమైన వెల్నెస్ ఫిట్నెస్ సొంతం చేసుకోవచ్చని భరోసా ఇస్తున్నారు తన చాలెంజ్ వివరాలను త్వరలోనే మీడియా సోషల్ మీడియా ద్వారా ప్రకటిస్తానని లైఫ్ గురు గోనే రాజేంద్రప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు

# షేక్ మహమ్మద్ తల్లిని పరామర్శించిన జువ్వడి కృష్ణారావు



మెట్ పల్లి జూలై 30 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ మొహమ్మద్ తల్లి ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందుతుండగా బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు షేక్ మహ్మద్ ఇంట్లో ఆయన తల్లిని పరామర్శించారు ఇట్టి పరామర్శలు జువ్వాడి కృష్ణారావు తో పాటు మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి షేక్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన జువ్వడి కృష్ణారావు



మెట్ పల్లి జూలై 30 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గం మెట్పల్లి పట్టణంలోని అంగన్వాడీ కేంద్రాన్ని బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు సందర్శించారు ఈ సందర్భంగా జువ్వడి కృష్ణారావు మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు అన్ని వసతులు కల్పిస్తుందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పిల్లలకు నాణ్యమైన పోషకాహారాన్ని అందించడానికి నూతన మెనూ అమలు లోకి తెచ్చిందన్నారు ఈకార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి అంగన్వాడి సూపర్వైజర్ అంగన్వాడి ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు

# విజయవంతంగా ప్రళయ్ క్షిపణి పరీక్షలు

న్యూఢిల్లీ: భారత రక్షణరంగ పరిశోధన సంస్థ (డీఆర్డీవో) అభివృద్ధి చేసిన ప్రళయ్ క్షిపణిని వరుసగా పరీక్షించారు. ఒడిశా లోని అబ్దుల్ కలామ్ ద్వీపంలో 28,29 తేదీల్లో నిర్వహించిన పరీక్షలు విజయవంతమయ్యాయి. ఈ క్షిపణి అత్యధిక ,అత్యల్ప రేంజిని అంచనా వేయడానికి యూజర్ ఎవల్యూషన్ ట్రయల్స్‌ను నిర్వహించారు. డీఆర్డీవో ప్రకారం రెండు టెస్ట్‌ల్లో క్షిపణి అత్యంత కచ్చితత్వంతో లక్షాన్ని ఛేదించింది. అంతేకాదు, అన్ని ప్రమాణాలను ప్రళయ్ అందుకొందని అధికారులు వెల్లడించారు. దీంతో ఇది వినియోగానికి సిద్ధంగా ఉందని తేలినట్లైంది. ప్రళయ్ స్వల్పశ్రేణి బాలిస్టిక్ క్షిపణి యుద్ధ రంగాల్లో నేరుగా వినియోగించేందుకు వీలుగా దీనిని తయారు చేశారు. భారత వాయుసేన, సైన్యం అవసరాలను తగినట్టు దీనిని తీర్చిదిద్దారు. ఇది 150 నుంచి 500 కిలోమీటర్ల లోపు లక్షాలను ఛేదించగలదు.

350 నుంచి 700 కిలోల వార్‌హెడ్‌ను మోసుకెళ్లగలదు. శత్రువుల కమాండ్ సెంటర్లు, లాజిస్టిక్స్ హబ్స్‌ను ఇది లక్షంగా చేసుకోగలదు. వాహనాలపై ఉంచి దీన్ని ఎక్కడికంటే అక్కడికి తరలించి మోహరించవచ్చు.

# వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు అదనపు 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం...

**జిల్లా ఎన్పీడీసిఎల్ ఎస్ఇ సుదర్శనం**





మెట్ పల్లి జూలై 30 (వుదయం ప్రతినిధి) వినియోగదారులకు రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడం పారదర్శక వేగవంతమైన సేవలు కొనసాగించడం విద్యుత్ సంస్థ అత్యంత ప్రాధాన్యత నిస్తుందని జగిత్యాల జిల్లా ఎన్పీడీసిఎల్ ఎస్ఇ సుదర్శనం పేర్కొన్నారు మెట్ల చిట్టాపూర్ సబ్‌స్టేషన్ లో 85 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన అదనపు 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ బుధవారం ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఎస్ఇ సుదర్శనం మాట్లాడుతూ అన్ని సబ్‌స్టేషన్ లకు రెండవ ప్రత్యామ్నాయ 33కేవీ అంతర్గత లైన్లు నిర్మాణం చేస్తున్నామని అందులో దాదాపు 70 శాతం పూర్తి చేశామని తెలిపారు ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో సైతం అత్యంత తక్కువ సమయంలో రెండవ లైన్ నుండి విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తామని తెలిపారు రైతులు మోటార్ పంపుసెట్లకు కెపాసిటర్ లు బిగించుకొని ఓవర్ లోడ్ లో ఓల్టేజ్ సమస్య అధిగమించవచ్చని తెలిపారు ట్రాన్స్ఫార్మర్లు కాలిపోకుండా రక్షించుకోవచ్చని అందుకు రైతులు సహకారం అందించాలని కోరారు వినాయక విగ్రహాల శోభాయాత్ర మార్గంలో అధికారులు ముందస్తుగా సర్వే నిర్వహించి ఎత్తు తక్కువగా ఉన్న లైన్ లను గుర్తించి కొత్త స్తంభాలు అమర్చి ప్రమాదాల నివారించాలని సూచించారు

మెట్ల చిట్టాపూర్ లో వనమహోత్సవం సందర్భంగా సబ్‌స్టేషన్ ఆవరణలో ఎస్ఇ సుదర్శనం ఆధ్వర్యంలో సుమారు 25 మొక్కలు నాటారు. మిగతా అన్ని సబ్‌స్టేషన్ లలో కనీసం 45 చొప్పున మొక్కలు నాటాలని అధికారులు సిబ్బందిని ఆదేశించారు లైన్ల కు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలు మాత్రమే తొలగించాలని కానీ చెట్టుకు నష్టం కల్గించినట్లయితే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు ఈకార్యక్రమంలో మెట్ పల్లి డిఇ మధుసూదన్ డీఈ ఎమ్మార్టీ గోపికృష్ణ డీఈ టెక్నికల్ గంగారాం ఏడీఈ లు మనోహర్ రాజు ఏఈ లు అజయ్ రహీం ప్రజా ప్రతినిధులు శేఖర్ రెడ్డి ఆకుల రాజరెడ్డి గ్రామ కార్యదర్శి దివ్య విద్యుత్ సిబ్బంది ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

# విద్యార్థుల మరణాలు ప్రభుత్వ హత్యలే ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు




నాగర్ కర్నూల్ జూలై 30(వుదయం ప్రతినిధి)జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడలో ఉన్న బిసి గురుకుల పాఠశాలలో వండిన భోజనం తినిన అనంతరం సుమారు 110 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురవడం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. విద్యార్థుల ఆరోగ్యాన్ని ప్రభుత్వం ఎంతగా నిర్లక్ష్యం చేస్తోంది అనే దానికి ఇది మరో ఉదాహరణగా నిలిచింది. ఈ ఘటనపై బుధవారం నాడు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్, నాగర్ కర్నూల్ జిల్లా ఆధ్వర్యంలో ఉయ్యాలవాడ గురుకుల పాఠశాల ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు మాట్లాడుతూ, ఇలాంటి దారుణమైన ఘటనలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఇరవై నెలలోనే రాష్ట్ర వ్యాప్తంగా 94మంది విద్యార్థులు వివిధ కారణాలతో చనిపోయారు కాకుండా నిత్యకృత్యంగా మారిన గురుకుల ఫుడ్ పాయిజన్ లపై ప్రభుత్వం కనీస స్పందించలేదు.ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడే ధోరణి కొనసాగితే అది ఎంతో దురదృష్టకరం. ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యార్థుల ఆరోగ్య భద్రతపై పటిష్ఠ చర్యలు తీసుకోవాలి అని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, జ్యోతిబాపూలే, కె.జి.బి.వి. గురుకులాల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలు, విద్యార్థుల మరణాలపై సిట్టింగ్ జడ్జితో ప్రత్యేక విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన కామన్ మెనూ పథకాన్ని అన్ని విద్యాసంస్థల్లో సమర్థవంతంగా అమలు చేయాలని, హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం అందించేందుకు పర్యవేక్షణను కఠినంగా కొనసాగించాలని కోరారు. విద్యార్థుల ఆరోగ్య భద్రతకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి. అద్దె భవనాల్లో, శిథిలావస్థలో నడుస్తున్న గురుకులాలకూ తక్షణమే భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా పక్కా భవనాలు నిర్మించాలని. అలాగే సంక్షేమ హాస్టళ్లపై నిరంతర పర్యవేక్షణ కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్సు ఏర్పాటు చేయాలని, విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి గురుకుల పాఠశాల పక్కన అదనపు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల ప్రాణాలకు విలువలేని విధంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వంపై విద్యార్థులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, ఇప్పటివరకు గురుకులలో చనిపోయిన విద్యార్థుల అందరి హత్యలు ప్రభుత్వ హత్యలే అని, రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యాశాఖ తన దగ్గరే వున్నప్పటికీ గురుకులాల్లో ఇన్ని ఘటనలు జరుగుతున్నా రేవంత్ రెడ్డి స్పందించకపోవడం సిగ్గుచేటు అని ప్రభుత్వం తక్షణమే స్పందించి డిమాండ్లను నెరవేర్చకపోతే ఏబీవీపీ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద స్థాయిలో ఉద్యమాన్ని ప్రారంభించేందుకు సిద్ధంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, పాలమూరు విభాగ్ కన్వీనర్ నరేష్ తేజ, రాష్ట్ర కార్యసమితి సభ్యులు సౌమ్య, అర్జున్, నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ శివశంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారుబాబు,

శంతన్,ప్రశాంత్, కల్వకుర్తి నగర కార్యదర్శి వంశీ,అనిల్, సాయి,భరత్, మల్లేష్ యాదవ్, ప్రసాద్ కుమార్, భాను, కీర్తన, కృష్ణవేణి, గాయత్రి,పల్లవి, విద్యార్థులు ఏబీవీ కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు వినియోగించుకోవాలి.

**ఎకరం పొలంలో అర లీటరు నానో ద్రవరూప డిఏపిని డ్రోన్ ద్వారా పిచికారి.**

**పంట పొలంలో క్షేత్ర ప్రదర్శన.**

**మండల వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస్.**





ఖానాపురం జూలై 30(వుదయం ప్రతినిధి): ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతన్నలు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోని తక్కువ సమయంలో ఎక్కువ పనులు జరిగే విధంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందే విధంగా రైతులు ఆలోచించాలని మండల ఏవో భోగ శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని బుధరావుపేట గ్రామంలోని బండి కరుణాకర్ అనే రైతు ఎకరం పంట పొలంలో ఇండియన్ ఫార్మర్స్ ఫర్టిలైజర్ కో-ఆపరేటివ్ లిమిటెడ్ ఇఫ్కో, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఎకరం పొలంలో అర లీటరు నానో ద్రవరూప డిఏపిని క్షేత్ర ప్రదర్శనలో భాగంగా డ్రోన్ యంత్రం ద్వారా పిచికారి చేయడం జరిగిందని ఏవో తెలిపారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఏవో మాట్లాడుతూ పంట పొలంలో అడుగుమందుకు బదులుగా గుళికల రూపంలో ఉన్న డిఏపిగాని సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ గాని వాడకుండా ఇఫ్కో కంపెనీకి చెందిన ద్రవరూప ఉన్న నానో డిఏపిని, యూరియాను డ్రోన్ యంత్రం ద్వారా పిచికారి చేయడం వల్ల భూసారం దెబ్బ తినకుండా మిత్ర పురుగులకు హాని కలగకుండా పర్యావరణం పరిరక్షించబడి ఉంటుందని మేలైన నాణ్యమైన పంట దిగుబడి తక్కువ ఖర్చుతో వస్తుందని రైతులు ఇలాంటి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుధరావుపేట క్లస్టర్ ఏఈఓ రాజ్ కుమార్, ఇఫ్కో ప్రతినిధి కన్నె శ్రీను, రైతులు పసునూరి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# అబద్దాల సంజయ్ బహిరంగ చర్చకు సిద్ధమా..?

**యూరియా విషయంలో ఎమ్మెల్యే సంజయ్ కి సవాల్ విసిరిన జువ్వడి కృష్ణారావు**



కోరుట్ల జూలై 30 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కొరత లేకుండా ఎరువులు అందిస్తున్న విషయాన్ని జీర్ణించుకోలేని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అసత్య ఆరోపణలతో రైతాంగాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట ఫ్యాక్స్ పరిధిలోని గోదాంను సందర్శించిన సందర్భంగా జువ్వడి కృష్ణారావు మాట్లాడుతూ రైతులను జింకు రెట్టింపు ధరకు కొనుగోలు చేయిస్తూ ఒక్కో రైతుకు ఒక్కో యూరియా బస్తానే ఇస్తున్నారని ఆరోపించడాన్ని తీవ్రంగా ఖండించారు సంజయ్ కి నియోజకవర్గము మీద సరైన అవగాహన లేదని ఎన్నికై ఏడాదిన్నర పూర్తవుతున్న సమస్యల గురించి అవగాహన చేసుకునే ప్రయత్నం కూడా చేయలేదని కేవలం అసత్య ఆరోపణలు అబద్ధపు ప్రచారాలతో కాలం వెళ్ళదిస్తున్నారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నియోజకవర్గంలో రైతులకు ఏమాత్రం కొరత లేకుండా అవసరమైన వారికి అవసరమైనన్ని యూరియా బస్తాలు అందిస్తున్నామన్నారు ఏ ఒక్క రైతుతో కూడా రెట్టింపు ధరకు జింకు కొనుగోలు చేసినట్టు రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయనట్లు నిరూపించగలవా సంజయ్ అని నిలదీశారు ఆగస్టు 2న కోరుట్ల మండలంలోని అయిలాపూర్ రైతు వేదిక వద్ద ప్రజలు రైతులతో బహిరంగ చర్చకు రావాలని జువ్వాడి కృష్ణారావు సవాల్ విసిరారు లేదంటే కోరుట్ల నియోజకవర్గంలో ఎక్కడైనా ఎమ్మెల్యే సంజయ్ ని తేదీ సమయం నిర్ణయించాల్సిందిగా ఆ సమయానికి తాను బహిరంగ చర్చకు వస్తానని జువ్వాడి కృష్ణారావు సవాల్ విసిరారు

ఈ కార్యక్రమంలో జువ్వడి కృష్ణారావు తోపాటు ముత్యంపేట సింగిల్ విండో చైర్మన్ తక్కల నరేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు వాకిటీ భూమారెడ్డి బొల్లం ప్రకాష్ బొల్లం రఘు అల్లూరి మహేష్ అల్లూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రేడియోగ్రాఫర్ రాసమల్ల కృష్ణను అభినందించిన డి ఎం హెచ్ ఓ అప్పయ్య



పరకాల జులై 30 (వుదయం ప్రతినిధి): టిబి ముక్త్ భారత్ ప్రోగ్రాం లో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు జిల్లా క్షయ నివారణ శాఖ నిర్వహణ కార్యక్రమం లో భాగంగా దగ్గు ,జ్వరంతో బాధపడుతున్న రోగులకు పరకాల ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉంటూ అధిక ఎక్స్రేలు తీయటం లో పరకాల ప్రభుత్వ రేడియోగ్రాఫర్ రాసమల్ల కృష్ణ ని అభిందించి డి ఎం హెచ్ ఓ అప్పయ్య మరియు డిస్టిక్ టిబి కంట్రోల్ ఆఫీసర్ డాక్టర్ హిమబిందు డి సి హెచ్ గౌతమ్ చౌహాన్ ఆర్ఎంఓ బాలకృష్ణ శాలువాతో సత్కరించి అభినందించడం జరిగింది...ఇలానే పేద ప్రజలకోసం నిరంతరం పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించాలని ప్రజలకి ప్రభుత్వ ఆసుపత్రి పై భరోసా కల్పించాలని డిఎం అండ్ హెచ్ ఓ కోరాడు.

# మోడల్ స్కూల్ నూతన వంటశాల గది నిర్మాణానికి నిధుల మంజూరు...

**వంటశాల గది నిర్మాణానికి భూమి పూజ...**

**భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి**



కోరుట్ల జూలై 30 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మోడల్ స్కూల్ నూతన వంటశాల నిర్మాణానికి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పది లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించారు అందుకు సంబంధించిన పాఠశాల గది నిర్మాణాన్ని బుధవారం భూమి పూజ చేశారు ఇట్టి మంజూరు చేయించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ భారతీయ జనతా పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఇట్టి భూమి పూజ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనిత భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి నాయకులు కాందారి శ్రీనివాస్ గడ్డం జీవన్ రెడ్డి కల్లెడ ప్రసాద్ కాసోజి ప్రతాప్ రత్నాకర్ ప్రమోద్ శాంతారామ్ భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు మోడల్ స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన జువ్వడి కృష్ణారావు





కోరుట్ల జూలై 30 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన జిన్న గుండిరం గుండ్ల రెడ్డి గౌరీశెట్టి గంగాధర్ ల కుటుంబ సభ్యులను బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు పరామర్శించారు ఇట్టి పరామర్శలు జువ్వాడి కృష్ణారావు తోపాటు సహకార సంఘం అధ్యక్షులు తక్కల నరేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు వాకిటి భూమారెడ్డి అల్లూరి మహేష్ రెడ్డి అల్లూరి శ్రీనివాస్ రెడ్డి బొల్లం రఘు బొల్లం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# నిమిష ప్రియ మరణశిక్ష రద్దు వార్తలు అవాస్తవం

న్యూఢిల్లీ : యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటున్న భారతీయ నర్సు నిమిష ప్రియ కేసు మళ్లీ మలుపు తిరిగింది. ఆమె మరణ శిక్షను ర్దు చేశారంటూ వస్తోన్న వార్తలను కేంద్ర ప్రభుత్వ వర్గాలు తోసిపుచ్చాయి. అవన్నీ అవాస్తవమేనని నిమిష ప్రియ మరణశిక్ష రద్దు కాలేదని విదేశాంగ శాఖ వర్గాలు మంగళవారం వెల్లడించాయి. నిమిష ప్రియ మరణశిక్షను రద్దు చేసేందుకు యెమెన్ అధికారులు నిర్ణయించారంటూ సోమవారం అర్ధరాత్రి భారత గ్రాండ్ ముఫ్తీ, సున్నీ లీడర్ కాంతపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ కార్యాలయం ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. భారత గ్రాండ్ ముఫ్తీ విజ్ఞప్తి మేరకు యెమెన్ లోని సూఫీ ముఖ్య పండితుడు అయిన షేక్ హబీబ్ ఒమర్ బిన్ హఫీజ్ ఒక బృందాన్ని చర్చల కోసం నియమించారు. ఆ బృందం యెమెన్ ప్రభుత్వంతో పాటు అంతర్జాతీయంగా మధ్యవర్తిత్వం జరిపిందని, చర్చలు ఫలించడంతో మరణశిక్ష రద్దుకు అధికారులు అంగీకరించారని ముఫ్తీ కార్యాలయం పేర్కొంది. ఈ క్రమం లోనే భారత విదేశాంగ శాఖ వర్గాలు దీనిపై స్పందించాయి. నిమిష ప్రియ కేసులో కొంతమంది వ్యక్తుల నుంచి వచ్చిన సమాచారం అవాస్తవమని వెల్లడించాయి.

దీనిపై యెమెన్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక సమాచారం రాలేదని పేర్కొన్నాయి. దీంతో నిమిష ప్రియ కేసు మళ్లీ మొదటికి వచ్చినట్టయింది.

# బీసీలను మోసం చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం...

## బీసీలకు ఇస్తానన్న 42 శాతం రిజర్వేషన్ ఏమైంది...

కోరుట్ల జూలై 30 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ కార్యాలయంలో బుధవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి విచ్చేశారు ఈ సందర్భంగా ఆయన ఆగస్టు 2వ తేదీన హైద్రాబాద్ ఇందిరా పార్కు వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి జిల్లాలోని భారతీయ జనతా పార్టీ నాయకులు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు బిసి లు గతంలో 56 శాతం ఉంటే ఇప్పుడు 45 శాతం ఎలా అవుతోందనీ ప్రశ్నించారు బీసీ లకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నామని చెబుతూనే అందులో 10 శాతం మైనార్టీలను చేర్చడం ఎంతవరకు సమంజసం అన్నారు బీసీలకు 42 శాతం ఇచ్చేవరకు భారతీయ జనతా





పార్టీ పోరాటం కొనసాగిస్తుందన్నారు కాంగ్రెస్ పార్టీ బీసీని ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పి మాట తప్పిన మాట వాస్తవం కాదా అని అసెంబ్లీలో బిసి లు ఎంతమంది మంత్రులు ఉన్నారో చెప్పాలన్నారు అనంతరం భారతీయ జనతా పార్టీ ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కనిపిస్తామంటూనే 10 శాతం మైనార్టీలను చేర్చడం ఎంతవరకు సమంజసం అని బీసీలను మోసం చేస్తుందని అందుకు నిరసనగా ఆగస్టు 2వ తేదీన హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద నిర్వహించే మహా ధర్నాకు బిజెపి వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన 42 శాతం బీసీ రిజర్వేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పింది కానీ అందులో 10 శాతం మైనారిటీలకు అవకాశం కల్పించడం ఏమిటి అని ఆయన ప్రశ్నించారు కేంద్ర ప్రభుత్వం మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిసన్తా పార్లమెంటులో రాజ్యసభలో ఆమోదింప చేయడం జరిగిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ కోరుట్ల పట్టణ బిజెపి అధ్యక్షులు బింగి వెంకటేష్ కోరుట్ల ప్రభారి గుంటుక సదాశివ్ మాజీ కౌన్సిలర్లు మాడవేణి నరేష్ పెండెం గణేష్ నాయకులు చిరుమల్ల ధనుంజయ్ తిరుమల వాసు ఎర్ర రాజేందర్ కంఠం ఉదయ్ బెక్కం అశోక్ సత్యనారాయణ నర్సయ్య రమణ రాఘవులు సత్యనారాయణ బిజెపి వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రేషన్ కార్డు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుంది...

## అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు...

## ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్

కోరుట్ల జూలై 30 (వుదయం ప్రతినిధి) బుధవారం వేములవాడ నియోజకవర్గ పరిధిలోని మేడిపల్లి మండలం పిఎన్ఆర్ గార్డెన్ లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో నూతనంగా మంజూరైన 480 కొత్త తెల్ల రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ తో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమ కోసం పాటు పడుతుందని వారి అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు రేషన్ కార్డు అనేది నిరంతర ప్రక్రియ అని వాటిలో మార్పులు %-% చేర్పులు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు తెల్ల రేషన్ కార్డు ద్వారా మనిషికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందజేస్తున్నదని సన్న బియ్యం రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు మహిళలకు మహాలక్ష్మి పథకం అందించి ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించి మహిళలను కోటీశ్వరులు చేయాలన్న ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఎన్నో కార్యక్రమాలు అభివృద్ధి పనులు చేస్తున్నదని వీటన్నిటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ప్రస్తుతం కొత్త కార్డు రాని వారు ఇబ్బందులు పడాల్సిన పని లేదని రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు ప్రతి పేదవాడికి రేషన్ కార్డు ఒక ఆత్మగౌరవమని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి పేదవాడి అవసరాన్ని గుర్తించిందని తెలిపారు ఇందులో భాగంగా దరఖాస్తు చేసుకున్న వారందరికీ రేషన్ కార్డు అందిస్తోందన్నారు ఈ కార్డు పంపిణీ ప్రక్రియ నిరంతరమని ఎప్పుడైనా



దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని నియోజకవర్గంలో తొలి విడతగా 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు రానున్న కాలంలో ప్రతి అర్హునికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామన్నారు రేషన్ కార్డుల్లో పేర్లు లేకపోవడం వల్ల మహిళలే ఎక్కువగా ఇబ్బంది పడ్డారని మహిళల పేరు నమోదు అవ్వడమే కాకుండా కుటుంబ రేషన్ కార్డులో యజమానిగా ఉండడం మంచి విషయమన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి సివిల్ సప్లై అధికారి జితేందర్ రెడ్డి సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు ఎమ్మార్వో ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు

# అందరికీ నాణ్యమైన విద్యుత్ అందించేందుకు... 11కేవి నూతన బ్రేకర్లు ప్రారంభం...

**జగిత్యాల ఎస్ఇ బొంకూరి సుదర్శనం**

మేడిపల్లి జూలై 30 (వుదయం ప్రతినిధి) రైతులకు వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు 11కేవి నూతన బ్రేకర్లు ప్రారంభించినట్లు జగిత్యాల జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ బొంకూరి సుదర్శనం తెలిపారు బుధవారం జగిత్యాల జిల్లా భీమవరం మండలం మన్నెగూడెం సెక్షన్ పరిధిలో వెంకట్రావుపేట ఒడ్యాడ్ సబ్ స్టేషన్లలో 15 లక్షల రూపాయల విలువైన రెండు నూతన అదనపు 11కేవీ బ్రేకర్లను ఎస్ఇ ప్రారంభించారు నిరంతర విద్యుత్ సరఫరా అభివృద్ధి పనులలో భాగంగా గత కొంత కాలంగా ఒకే బ్రేకర్ పై రెండు 11కేవి ఫీడర్లు ఉండడం వల్ల విద్యుత్ అంతరాయం ఎక్కువ ఉండేది ప్రస్తుతం ఆ సమస్యని ఒక ఫీడర్ కి ఒక బ్రేకర్ ప్రతిపాదించి రెండు నూతన బ్రేకర్లు ఛార్జ్ చేసి విద్యుత్ అంతరాయం సమస్యను పరిష్కరించి నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కృషి చేసిన అధికారులకు రెండు గ్రామాల వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు అనంతరం రెండు సబ్ స్టేషన్లలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా పలు పండ్లు పూల మొక్కలు నాటి బీమారంలో ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించారు ఈ కార్యక్రమంలో డిఈ లు గంగారాం మధుసూదన్ గోపి కృష్ణ ఏడిఈ లు రఘుపతి రాజు ఏఈ అశోక్ సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ గుత్తెదారు మనోజ్ మన్నెగూడెం విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు





# నిరంతర ప్రక్రియగా నూతన రేషన్ కార్డుల జారీ కొనసాగుతోంది...

## రేషన్ కార్డుతో పేద కుటుంబాలకు 10 లక్షల కవరేజి తో ఆరోగ్య శ్రీ లబ్ధి...

## ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్

కోరుట్ల జూలై 30 (వుదయం ప్రతినిధి) నిరంతర ప్రక్రియగా నూతన రేషన్ కార్డుల జారీ కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు బుధవారం జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తో కలిసి భీమారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భీమారం మండలంలో 411 పేద కుటుంబాలకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని అదే సమయంలో ప్రస్తుతం ఉన్న 1077 రేషన్ కార్డులలో కొత్త సభ్యులను జమ చేస్తున్నామని తెలిపారు పేద ప్రజలు జీవనం కొనసాగించాలంటే రేషన్ కార్డు చాలా ముఖ్యమైనదని ఉచిత విద్యుత్ ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలకు రేషన్ కార్డు ఉపయోగ పడుతుందని తెలిపారు దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామన్నారు రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ఎవరైనా అర్హులు దరఖాస్తు చేసుకుంటే వెంటనే పరిశీలించి రేషన్ కార్డు మంజూరు చేస్తామన్నారు గత పది సంవత్సరాలుగా ఒక పేద కుటుంబానికి రేషన్ కార్డు ఇండ్లు ఇవ్వలేదన్నారు ప్రస్తుతం ప్రజా ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు చేస్తున్నామన్నారు నూతన రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి సివిల్ సప్లై అధికారి జితేందర్ రెడ్డి సంబంధిత





అధికారులు ప్రజా ప్రతినిధులు ఎమ్మార్వో ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు

# బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ వేదికగా పేద ప్రజలకు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న యాజమాన్యం .

## రాజ్ మహమ్మద్ జాన్ బి మెమెరీరియల్ ట్రస్ట్ -రుద్రంపూర్ వారి సౌజన్యంతో



భద్రాద్రి కొత్తగూడెం జులై 30 (వుదయం ప్రతినిధి)15-06-2025 రోజున శరత్ మాక్స్ విజన్ కంటి హాస్పిటల్ -ఖమ్మం మరియు యశోద హాస్పిటల్ హైదరాబాద్ వారు మెగా ఉచిత వైద్య శిబిరము నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంప్ లో 200 లకు పైగా పేదవారు ఉచిత సేవలను పొందారు. దానిలో భాగంగా కంటి పరీక్షలు చేయించుకోన్న వారిలో ఏడుగురికి ఉచిత కంటి ఆపరేషన్ చేయించడం గర్వించదగ్గ విషయం. 30-07-2025 రోజున కంటి ఆపరేషన్ పొందిన పేదవారు బుదరావుపేట బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ ఆవరణలో స్కూల్ యాజమాన్యానికి మరియు రాజ్ మహమ్మద్ జాన్ బి మెమెరీరియల్ ట్రస్ట్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాసేవకు సహకరించిన ఆసుపత్రి వైద్య సిబ్బందికి పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఖరీఫ్ సీజన్ కు 60 వేల యూరియా బస్తాలకు 20వేల బస్తాలను మాత్రమే రైతులకు సరఫరా చేశాం.

## సొసైటీ పర్సన్ ఇంచార్జ్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్.

ఖానాపురం జులై 30 వుదయం ప్రతినిధి.మండలంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలోని పంట పొలాలకు ఖరీఫ్ సీజన్లో రైతులకు సరిపడా యూరియా 60 వేల బస్తాలకుగాను నేటి వరకు 20వేల బస్తాలు మాత్రమే మండలానికి వచ్చినట్లు సొసైటీ పర్సన్ ఇంచార్జ్ చైర్మన్ గూగులోతు రామస్వామినాయక్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని సొసైటీ పర్సన్ ఇన్చార్జ్ చైర్మన్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యఅతిథిగా పర్సన్ ఇన్చార్జ్ చైర్మన్ పాల్గొని మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులకు సరిపడా యూరియాను సకాలంలో అందజేశామని తెలుపుతూ ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ పాలనలో రైతుల పంట పొలాలు నాట్లు వేస్తుండగా నేటి వరకు 60 వేల బస్తాల గాను 20వేల బస్తాలు యూరియాను మాత్రమే



ప్రభుత్వం నుంచి సరఫరా అయినట్టు తెలుపుతూ ఇంకా 40 వేల యూరియా బస్తాలు మండలానికి రావాల్సి ఉందని రైతులకు తెలిపారు. తక్షణమే ప్రభుత్వము జోక్యం చేసుకొని వెంటనే మండలానికి రావలసిన 40 వేల యూరియా బస్తాలను తక్షణమే రిలీజ్ చేసి మండల రైతులను సకాలంలో అందజేయాలని ప్రభుత్వానికి సంబంధితశాఖకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో ఆంజనేయులు, సొసైటీ పర్సన్ ఇన్చార్జి మెంబర్లు దేవినేని వేణుకృష్ణ, వేములపల్లి సునీత, నీలం సాంబయ్య, బత్తిని భాగ్యమ్మ, భాషబోయిన రాజు, మేకల కుమారస్వామి, సొంటి లక్ష్మణ్, జాడి అచ్యుతం, అన్నమనేని రవీందర్ రావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు.

## సైనిక్ స్కూల్ కళాశాల ప్రిన్సిపల్ సురేందర్.





ఖానాపురం జూలై 30వుదయం ప్రతినిధి): ప్రభుత్వ ఉద్యోగి పదవీ విరమణ తప్పదని సైనిక్ స్కూల్ కళాశాల ప్రిన్సిపల్ గట్ల సురేందర్ తెలిపారు. మండలంలోని అశోక్ నగర్ సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్ ఎడమ ఉప్పలయ్య పదవీ విరమణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డిప్యూటీ సెక్రెటరీ గురుకులం డిఎస్ వెంకన్న, ములుగు ఆర్ సిఓ హరి సింగ్, ఏటునాగారం ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి,బీ రెడ్యాలా ప్రిన్సిపల్ నారాయణనాయక్, నర్సంపేట ప్రిన్సిపల్ సంగీత్ సాగర్, రిటైర్డ్ డిగ్రీ లెక్చరర్ కుమార్, గురుకుల ఉపాధ్యాయ సంఘం నాయకులు ముత్తయ్య, తిలక్, బాలు, మహేంద్ర సైనిక్ స్కూల్ ఉపాధ్యాయ బృందము విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న రోజుల్లో మెడికల్ హబ్ గా ధర్మపురి



ధర్మపురి జులై 30(వుదయం విలేకరి):రానున్న రోజుల్లో ధర్మపురి పట్టణం మెడికల్ హబ్ గా మారడం ఉందని ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మణ్ అన్నారు.బుధవారం ధర్మపురి పట్టణంలో వైద్యులు రామ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రామ్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని మార్కెట్ చైర్మన్ లావణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మపురి పట్టణం ఆధ్యాత్మికంగానే కాక, వైద్య రంగంలో కూడా దినదినా భివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో డా. వినయ్, వేముల.రాజేష్,సీపతి. సత్యనారా యణ,గుడ్ల. రవి,గాజు. సాగర్, ఓజ్జల.లక్ష్మణ్, ఆకుబత్తిని. తిరుపతి, వేముల.నరేష్, సర్జరావు, మామిడాల.రవీందర్, అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ.

**మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు.**



ఖానాపురం జులై 30 వుదయం ప్రతినిధి.మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జోల%శీ% రమేశ్ కుమారుడు జోలం రంజిత్ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొంది తిరిగి వచ్చిన బాధ్యత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధినుండి మంజూరైన 45 వేల రూపాయల విలువగల చెక్కును మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలగందుల రాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల యూత్ అధ్యక్షుడు మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకొండంలో నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అమోహమని మండల నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కావటి రమేష్, మాజీ ఉపసర్పంచ్ మీసం రవీందర్, ఉపాధ్యక్షుడు బొమ్మెరబోయిన మహేష్, నాయకులు వడ్డే మల్లయ్య, మోర సాంబయ్య, వెంకటేష్, రమేష్, మామిడాల ప్రసాద్, రవి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ యూనివర్సిటీ కార్యదర్శిగా సమీర్.



ఖానాపురం జులై 30 వుదయం ప్రతినిధి. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ యూనివర్సిటీ కార్యదర్శిగా సమీర్ ను నియమించినట్లు రాష్ట్ర ఆల్ యూనివర్సిటీ కన్వీనర్ జీవన్ తెలిపారు. తెలంగాణ యూనివర్సిటీ కార్యదర్శిగా ఎంపికైన కార్యదర్శి మాట్లాడుతూ నాకు ఇంత పెద్ద బాధ్యత అప్పగించినందుకు రాష్ట్ర ఆల్ యూనివర్సిటీ కన్వీనర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అలాగే మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన యువకుడు తెలంగాణ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శిగా ఎంపికవ్వడం గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# కొండమల్లేపల్లి ఎంఈవో కెజీబీవి పాఠశాల సందర్శన

దేవరకొండ, జులై 30(ఎ.ఎం.ఎస్): కొండమల్లేపల్లి మండలంలోని కస్తూర్బా పాఠశాలను మండల విద్యాధికారి ఆర్. నాగేశ్వరరావు బుధవారం సందర్శించారు. తరగతి గదులు, ఉపాధ్యాయుల బోధన విధానాన్ని పరిశీలించారు. వంటగదిలో శుభ్రతపై సూచనలు ఇచ్చారు.
ఈ సందర్శనలో ఉపాధ్యాయ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# గురువారం అలంపూర్ కు మంత్రుల రాక



గద్వాల జూలై 30 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో గురువారం డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయానికి రాష్ట్ర మంత్రులు దేవదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ, పశుసంవర్ధ శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామేయర్, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్రావు వస్తున్నారని తెలియజేశారు. ఇదే క్రమంలో రేపు 10 గంటలకు జోగులాంబ దేవాలయంలో కళ్యాణ మహోత్సవం, అనంతరం ప్రసాద్ స్కీం క్రింద నిర్మాణం చేపట్టిన భవనంను ప్రారంభం చేయనున్నారు. అదేవిధంగా అల్లంపూర్ చౌరస్తా లోని ఫంక్షన్ హాల్ లో మహిళలకు చెక్కుల పంపిణీ, రేషన్ కార్డులు పంపిణీ, అలంపూర్ నియోజకవర్గానికి సంబంధించి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఆ కార్యక్రమంలో కూడా ఇద్దరు మంత్రులు పాల్గొంటారు. కనుక కాంగ్రెస్ పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా కార్యకర్తలు,

నాయకులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్, ఓ బి సి జిల్లా అధ్యక్షుడు ఎంపీ నల్లారెడ్డి, గద్వాల పట్టణ అధ్యక్షుడు ఇసాక్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అత్యాశకు పోయి విలువైన డబ్బును వృధా చేసుకోవద్దు

**డి.ఎస్పీ. వై. మొగులయ్య**



గద్వాల జూలై 30 (వుదయం ప్రతినిధి) కొత్త కొత్త పోకడాలతో జరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసలలో డబ్బులు పోయాక బాధపడటం కంటే ముందే జాగ్రత్త పడటం మంచిదని, అత్యాశకు పోయి విలువైన డబ్బును వృధా చేసుకోవద్దు అని డీఎస్పీ శ్రీ వై. మొగులయ్య ప్రజలకు సూచించారు. గట్టు మండలం లోని చిన్నోనిపల్లి గ్రామాన్ని ఈ రోజు డీఎస్పీ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో సమావేశమై వివిధ ముఖ్యమైన సైబర్ నేరాలు, లా అండ్ ఆర్డర్, డయాల్ – 100, షీ టీం పై అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా డి.ఎస్పీ మాట్లాడుతు సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్‌లైన్ మోసాల నుండి తప్పించుకోవడానికి అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అలాగే, మహిళల రక్షణ, భద్రత కోసం రూపొందించ బడిన "షీ టీమ్స్" కార్యక్రమం గురించి గ్రామస్థులకు వివరించారు. మహిళలు ధైర్యంగా తమ సమస్యలను షీ టీమ్స్ ద్వారా తెలియజేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్లు వాడాలని ప్రజలకు సూచించారు. డయల్ 100 ద్వారా వెంటనే పోలీసు సహాయం అందుతుందని, అలాగే డయల్ 1930 నంబర్ ద్వారా సైబర్ నేరాలు లేదా ఆన్‌లైన్ మోసలపై ఫిర్యాదు చేయవచ్చని వివరించారు. ఈ సమావేశం ద్వారా పోలీసు శాఖ మరియు గ్రామస్థుల మధ్య నమ్మకాన్ని పెంపొందించడమే లక్ష్యం అన్నారు. ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు, నేరాలు కనిపించిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గట్టు ఎస్సై, పోలీస్ సిబంది, ప్రజలు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు పునరావాస పథకం ద్వారా దరఖాస్తుల స్వీకరణ

**జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి సునంద**

గద్వాల జూలై 30 (వుదయం ప్రతినిధి) 2025-26 సంవత్సరానికి గాను ఆర్థిక పునరావాస పథకం ద్వారా స్వయం ఉపాధి, చేతి వృత్తులు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు జిల్లాలోని దివ్యాంగుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సునంద ఒక ప్రకటనలో తెలిపారు.

ఆర్థిక పునరావాస పథకం ద్వారా మండలానికి, మున్సిపాలిటీకి ఒక్కొక్కటి చొప్పున రూ.50,000 నాన్-బ్యాంక్ లింకేజ్ కింద, జిల్లాకు ఒక బ్యాంక్ లింకేజ్ యూనిట్ కోసం రుణాలు మంజూరు చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ పథకానికి అర్హత గల దరఖాస్తుదారులు కనీసం వైకల్యం 40 శాతం పైగా వైకల్యం కలిగి ఉండాలని, 21 సం. నుండి 55 సంవత్సరాల లోపు ఉన్నవారు, గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.5 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ. 2 లక్షల ఆదాయం ఉన్నవారు tgobmms.cgg.gov.in వెబ్సైట్ నందు ఈనెల 31వ తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ధృవపత్రాలతో పాటు సదరం సర్టిఫికేట్, వయసు ధ్రువీకరణ పత్రం, ఆధార్, విద్య, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు, బ్యాంకు పాస్ పుస్తకం,

తెల్ల రేషన్ కార్డు లతో ఆగస్టు 1వ తేదీలోపు ఎంపీడిఓ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ఐడిఓసిలోని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

# మన బడి కి స్పోర్ట్స్ కిట్ అందజేత




రాయపర్తి జులై 30 (వుదయం ప్రతినిధి): మండలంలోని జగన్నాధపల్లి గ్రామం ఎంపీపీఎస్ ప్రైమరీ పాఠశాల 3 వారలక్రింద పునః ప్రారంభించారు. బుధవారం క్రీ"శే నంగునూరి సోమయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు నంగునూరి అశోక్ కుమార్ పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్వినిరెడ్డి టిపిసిసి ఉపాధ్యక్షురాలు అనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు పాఠశాలకు సంబంధించిన మైక్ సెట్, బాకీట్స్,వాలీబాల్, లాక్స్, సంబంధిత మెటీరియల్స్ పాఠశాల ఉపాధ్యాయులచే పిల్లలకు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూపాఠశాలకు, నా గ్రామమైన జగన్నాధపల్లి ప్రజలకు ఎప్పుడు ఎలాంటి అవసరం వచ్చినా నేను మీకు అండగా ఉంటాను. నంగునూరి అశోక్ కుమార్ అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ నాయకులు గ్రామ పెద్దలు, పాఠశాల విద్యార్థి విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొనడం జరిగింది

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు



రాయపర్తి జులై 30 (వుదయం ప్రతినిధి ): ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయపర్తి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లంద, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యాధికారులను , వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన పాటిస్తూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరారు. అనవసరమైన శస్త్రచికిత్సలు చేయకుండా సాధారణ ప్రసవాలు జరిగేటట్లు ప్రోత్సహించాలి అని సూచించారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలి. క్యాన్సర్, పాలియాటివ్ కేర్ సర్వేలో గుర్తించిన వారికి సేవలు అందించాలని చెప్పారు. వర్షాకాలంలో సాధారణంగా అంటు వ్యాధులు మలేరియా ఫైలేరియా డెంగ్యూ చికెన్ గున్యా మెదడువాపు తీవ్రమైన నీళ్ల విరోచనాలు బంక విరోచనాలు జ్వరం వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించి కలుషితముగాని నీటిని ఆహారాన్ని తీసుకోవాలని ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపినారు. ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు పరీక్షలు, చికిత్సలు తీసుకోవాలని కోరినారు. సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలువైద్యాధికారులు సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి సిబ్బంది విధుల గురించి తగిన సూచనలు చేయడం జరిగినది. సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు ఉంటాయని తెలిపినారు. ఇల్లంద జిల్లా పరిషత్ హైస్కూల్లో టీచర్లకు "కిషోర రక్ష "కార్యక్రమంపై అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారులు, పాఠశాల సిబ్బంది, సీసీ నాగరాజు , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




జయశంకర్ భూపాలపల్లి జులై 30(వుదయం ప్రతినిధి)
రాపల్లికోట గ్రామంలో బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం పరామర్శించారు మహాదేవపూర్ మండలంలోని రాపల్లికోట గ్రామానికి చెందిన గురిజాల పోచయ్య ఇటీవల ప్రమాదవషాత్తు కాలు విరుగగా వారి కుటుంబాన్ని పరామర్శించి, 25కేజీ ల బియ్యం బస్తాతోపాటు వంట సామాగ్రిని అందించారు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎవరికి ఏ కష్టం వచ్చిన మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుండాల నీలయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు నవీన్ యాదవ్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కటవేని రాజయ్య, ప్రధాన కార్యదర్శి హబీబ్ ఖాన్, ప్రచార కార్యదర్శి మోతే చంద్రయ్య, వేల్పుల సమ్మయ్య, అక్కినేని చంద్రయ్య, మోతే రాజయ్య తదితరులు పాల్గొన్నారు..

# కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కు సన్మానం

జయశంకర్ భూపాలపల్లి జులై 30(వుదయం ప్రతినిధి)
కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నూతనంగా నియామకమైన ఇర్షాద్ అహ్మద్ కు మహాదేవపూర్ ముస్లిం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శాల్వలతో సన్మానించారు బుధవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని మదీనా మస్జిద్ ఆవరణలో ఏర్పాటుచేసిన సన్మాన సభలో ముస్లిం హక్కుల పోరాట సమితి నాయకులు శాలువలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ముస్లిం హక్కుల పోరాట సమితి నాయకులు



మాట్లాడుతూ మండల మైనారిటీ సభ్యుని కి డైరెక్టర్ పదవి వచ్చే విధంగా కృషిచేసిన మంత్రి శ్రీధర్ బాబు కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అమీన్. మండల అధ్యక్షుడు ముజాహిద్ ఖాన్. ఉప అధ్యక్షుడు అహ్మద్ ఖాన్ కార్యదర్శి ఖమర్ పాషా, అహ్మద్, అజ్మత్, తోపాటు తదితరులు పాల్గొన్నారు

# హెడ్ కానిస్టేబుల్ నుండి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా పాదోన్నతి పొందిన షార్పోద్దిన్




రాయపర్తిజులై 30 (వుదయం ప్రతినిధి): బ్యాచ్ కి చెందిన షార్పుద్దీన్ కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయి విధి నిర్వహణలో భాగంగా పలు స్టేషన్ లలో వృత్తి రీత్యా విధులు నిర్వహించి విధులలో ఎటువంటి వరోదాలు లేకుండా ఉన్నతాధికారుల ప్రశంసలు పొంది కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ గా, జమిందార్ గా, పదవి భాధ్యతలు స్వీకరించి రాయపర్తి పోలీస్ స్టేషన్ లో గత కొన్ని సంవత్సరాలు హెడ్ కానిస్టేబుల్ విధులు నిర్వహించి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా పాదోన్నతి పొందారు. వరంగల్ సి పి ఆదేశానుసారం జనగాం డి సి పి రాజ మహేంద్ర నాయక్ , ఏ సి పి నరసయ్య చేతుల మీదుగా పదోన్నతి పొందినందుకు గాను గర్వంగా ఉందని షార్పుద్దీన్ తెలిపారు. షార్పుద్దీన్ వృత్తి లో భాగంగా ఎటువంటి అపోహలు, అవరోదాలకు తావు లేకుండా చేసిన కృషికి తగిన ఫలితం దక్కినందుకుగాను శుభాకాంక్షలు తెలిపిన రాయపర్తి పోలీస్ స్టేషన్ సిబ్బంది.

# రిమ్స్ మెడికల్ కళాశాలలో హాస్టల్ గదిలో ఉరివేసుకుని విద్యార్థి ఆత్మహత్య



ఆదిలాబాద్ ,జూలై 30(వుదయం ప్రతినిధి): ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ రెండవ సంవత్సరం చదువుతున్న రాజస్థాన్‌కు చెందిన సాహిల్ చౌదరి (19) అనే విద్యార్థి హాస్టల్ గదిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బుధవారం ఉదయం గదిలో ఒక్కడే ఉన్న సాహిల్ చౌదరి తన గదిలో ఆత్మహత్య చేసుకున్నాడు. రూములో ఉండే మిగతా స్నేహితులు వచ్చి సాహిల్‌ను పిలిచినా పలకకపోవడంతో తలుపు తీసే ప్రయత్నం చేశారు. తెర్చుకోకపోవడంతో తలుపులు పగలగొట్టి చూసేసరికి ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. వెంటనే తోటి విద్యార్థులు ఆయనను రిమ్స్‌కు తరలించారు.

విద్యార్థిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మరణించినట్లు ధ్రువీకరించారు. డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, పోలీసులు హాస్టల్ కు చేరుకొని వివరాలు సేకరించారు. రిమ్స్ అధ్యాపకులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసి ఆత్మహత్యగల కారణాలు తెలుసు కుంటామని రిమ్స్ డైరెక్టర్ తెలిపారు. పోలీసులు విద్యార్థి సెల్ ఫోన్ ను పరిశీలిస్తున్నారు. కాగా, ఆగస్టు రెండు నుంచి ఎంబీబీఎస్ రెండో సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇంతలో ఇలా జరుగడటంతో మెడికల్ కాలేజీలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# వాహనాల వేలం ద్వారా లక్ష ఇరవై ఐదువేల ఆదాయం



లక్షెట్టిపేట, జూలై 30 (వుదయం ప్రతినిధి): ఎక్సైజ్ శాఖ పట్టణ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన 14 ద్విచక్ర వాహనాలకు బుధవారం బహిరంగ వేలం పాట నిర్వహించగా లక్షా 25 వేల రూపాయల ప్రభుత్వానికి ఆదాయం వచ్చినట్లు జిల్లా సూపరిడెంట్ నంద గోపాల్ తెలిపారు. ఈ వేలం పాటలో ఎక్సైజ్ సీఐ సమ్మయ్య, ఎస్సై మౌనిక, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్ మహమ్మద్ జాన్ బి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏడుగురు ఉచిత కంటి ఆపరేషన్.

**పలువురు గ్రామస్తులు ట్రస్ట్ కు అభినందనలు.**

ఖానాపురం జులై 30 వుదయం ప్రతినిధి. మండలంలోని బుధరావుపేట గ్రామంలో గత నెల 15న నిర్వహించిన రాజ్ మహమ్మద్ జాన్ బి మెమోరియల్ ట్రస్ట్ రుద్రంపూర్ వారి ఆధ్వర్యంలో 18 మంది వైద్య బృందంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించగా అందులో ఏడుగురికి కంటి లోపం ఉందని గుర్తించి వారికి ట్రస్ట్ ద్వారా ఉచితంగా ఆపరేషన్ చేయించినట్టు ట్రస్టు అధినేత పాషా జునైద్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ ఖమ్మం శరత్ మాక్స్ విజన్ కంటి హాస్పిటల్ మరియు యశోద హాస్పిటల్ హైదరాబాద్ వైద్య బృందానికి మరియు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పేద ప్రజలకు సేవలు అందించిన రాజ్ మహమ్మద్ జాంబి మెమోరియల్ ట్రస్ట్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# అర్హులైన ప్రతి పేదవారికి రేషన్ కార్డులు అందజేస్తాం.

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్.**

బెజ్జూర్ జూలై 30, ( వుదయం ప్రతినిధి ) : అర్హత కలిగిన ప్రతి పేదవారికి రేషన్ కార్డులు అందజేస్తామని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్ అన్నారు. బుధవారం జిల్లాలోని బెజ్జూర్ పెంచికల పేట మండల కేంద్రంలో గల రైతు వేదికలో నూతన రేషన్ కార్డులు, సవరించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా పాలనా కార్యక్రమంలో నూతన రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల పేర్లు చేర్చడం కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అర్హులైన పేదవారికి రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలలో మహిళలకు పెద్దపీట వేస్తుందని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్ల పథకం, ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం అనేక రకాల వ్యాపారాలు, పెట్రోల్ బంకుల నిర్వహణ, ఆర్.టి.సి. బస్సులు, సౌర విద్యుత్ యూనిట్లు నెలకొల్పేందుకు ప్రోత్సహిస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఆహార భద్రత కార్డు అందజేస్తామని, రేషన్ కార్డు ఉన్నవారికి ఆరోగ్య శ్రీ పథకం కింద 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బెజ్జూర్ మండలానికి 32 నూతన రేషన్ కార్డులు జారీ, 985 మంది కుటుంబ సభ్యులను రేషన్ కార్డులలో చేర్చడం జరిగిందని తెలిపారు. రేషన్ కార్డుల దరఖాస్తు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, ప్రజావాణి కార్యక్రమంలో రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు వచ్చేవని, అర్హత కలిగి ఇంకా రేషన్ కార్డులు రానివారు, కుటుంబ సభ్యుల పేర్లు రేషన్ కార్డులను చేర్చేందుకు మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకున్నట్లయితే సంబంధిత తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది విచారణ జరిపి అర్హులైన వారికి కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు చౌక ధరల దుకాణాల ద్వారా ఉచితంగా అందిస్తున్న సన్న బియ్యం లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, సన్న బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం నూతన రేషన్ కార్డుదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామ్ మోహన్ రావు, పౌరసరఫరాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ లో దరఖాస్తుల ఆహ్వానం.

బెజ్జూర్ జూలై 30 (వుదయం ప్రతినిధి ) బెజ్జూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ప్రత్యేక అధికారిని జి. అరుణ తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం సీఈసీ లో 10 సీట్లు, ఎం. పి హెచ్ డబ్ల్యు లో 5 సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఆసక్తి కలిగిన విద్యార్థినిలు తల్లిదండ్రులు సంప్రదించాలని కోరారు. పూర్తి వివరాల కోసం సెల్ నెంబర్ 93980 98253, 99852 74136 సంప్రదించాలని ప్రత్యేక అధికారిని జి అరుణ కోరారు.

# డెంగీ నివారణకు ప్రత్యేక చర్యలు

పాలేరు,జూలై 30(వుదయం ప్రతినిధి): తిరుమలాయపాలెం మండలంలోని పలు గ్రామాల్లో డెంగీ కేసులు నమోదైనందున జ్వరాల కట్టడికి వైద్య, ఆరోగ్యశాఖ, పంచాయతీ ఉద్యోగులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ ఆదేశించారు. మండలంలోని చంద్రుతండాలో ఏడుగురికి డెంగీ నమోదు కావడంతో ఆమె గ్రామాన్ని పరిశీలించారు. డెంగ్యూ సోకిన వారి ఇళ్లలో అందరికీ పరీక్షలు చేయించడమే కాక సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆశా వర్కర్లు, పంచాయతీ కార్యదర్శులు అవగాహన కల్పించాలని తెలిపారు.

# సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు.

**సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల .**

బెజ్జూర్ జూలై 30 ( వుదయం ప్రతినిధి )బెజ్జూరు మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం కాగజ్నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా విద్యార్థులకు సరిపడ మరుగుదొడ్లు లేవని ఆశ్రమ పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుందని పెచ్చులు ఊడి పడుతున్నాయని ప్రమాదం పొంచి ఉందని సిబ్బంది తెలిపారు. తరగతి గదులను వంటగదిని భోజనశాలను స్టోర్ రూమ్ను ఆహార ధాన్యాలను కూరగాయలను పరిశీలించారు.

ఆశ్రమ పాఠశాలలో ఉన్న సమస్యలను రాతపూర్వకంగా తెలియచేయాలని ఐటిడిఏ పిఓ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణాలకు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా మంచినీటి సౌకర్యం కల్పించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రామ్మోహన్రావు,

ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎంఈఓ సునీత ,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

# పాము కాటుతో చిన్నారి మృతి

బోథ్, జూలై 30(వుదయం ప్రతినిధి): కొమరం భీం జిల్లా రెబ్బెన మండలానికి చెందిన గొల్లగూడా గ్రామంలో విషాద సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నాలుగేళ్ల చిన్నారి మొగిలి శ్యామ్ రాత్రి పాము కాటుకు గురై దురదృష్టవశాత్తు మృతిచెందాడు. కుటుంబ సభ్యులు తక్షణమే శ్యామ్‌ను ఆసుపత్రికి తరలించినా అప్పటికే పరిస్థితి విషమించడంతో వైద్యం ఫలించలేదు. గ్రామంలో చిన్నారి మృతితో విషాద ఛాయలు అలముకున్నాయి.

# భూ వివాదం.. యువకుడు మృతి

భువనగిరి, జూలై 31(వుదయం ప్రతినిధి): భువనగిరి మండలం వడపర్తిలో భూ వివాదం కారణంగా యువకుడిపై గొడ్డలితో దాడి జరగడంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. గొడవలో మల్లేశ్ భాను తలపై గొడ్డలితో కొట్టడంతో అతడిని హైదరాబాద్ లో ఆస్పత్రికి తరలించారు. అయితే తెల్లవారుజామున భాను మరణించాడు. కుటుంబ సభ్యులు రాస్తారోకో చేయగా, పోలీసులు మల్లేశ్, అజయ్, శంకరమ్మను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.